మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# కళ్లకు గంతలు కట్టి..

**- నగలు దోచుకెళ్లిన దొంగలు - తనను కొట్టొద్దని బంగారం తీసిచ్చిన వృద్ధురాలు**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** ఓ వృద్ధురాలి కళ్లకు గంతలు కట్టి బంగారం దోచుకెళ్లిన ఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే..బాలానగర్ మండలం పెద్దరేవల్లి గ్రామానికి చెందిన గోవర్ధన్‌రెడ్డి, పద్మమ్మ దంపతులు. గోవర్ధన్‌రెడ్డి మృతిచెందగా వారి పిల్లలు విదేశాల్లో స్థిరపడ్డారు. ఈక్రమంలో పద్మమ్మ గ్రామంలోనే ఊరి బయట ఉన్న తన సొంత ఇంట్లో ఉంటూ జీవనం సాగిస్తున్నది. ఆర్థికంగా మంచి స్థాయిలో ఉన్న కుటుంబం కావడంతో సహజంగానే కొంత బంగారం ఒంటిపై ఎప్పుడు ధరించేది. దీనికితోడు ఊరి చివర నివాసం ఉండడంతో గమనించిన దొంగలు బంగారాన్ని దోచుకునేందుకు ప్లాన్ వేశారు. ప్రణాళికలు ప్రకారమే మంగళవారం రాత్రి 9గంటల ప్రాంతంలో ఇంట్లోకి చొరబడ్డారు. ఆమె కళ్లకు గంతలు కట్టి, కాళ్లు, చేతులు కట్టేశారు. ఒంటిపై ఉన్న బంగారం గాజులు దోచుకెళ్లారు. గతంలో పద్మమ్మ ఇంట్లో దొంగలు చొరబడి దొంగతనానికి పాల్పడ్డారు. ఈ మేరకు నలుగురు అనుమానితులను పోలీసలు అదుపులోకి తీసుకున్నారు. ఈమేరకు బుధవారం ఉదయం డీఎస్పీ మహేశ్, ఘటనా స్థలాన్ని పరిశీలించారు. పద్మమ్మను అడిగి సంఘటన వివరాలు తెలుసుకున్నారు. ప్రాథమిక విచారణ చేపట్టి నిందితులను త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు. డీఎస్పీ వెంట జడ్చర్ల సీఐ రమేశ్‌బాబు, రాజాపూర్ వెంకట్‌రెడ్డి, క్లూస్ టీం సభ్యులు పాల్గొన్నారు.



ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ మహేశ్‌కుమార్

# నేరం రుజువైతే కఠిన చర్యలు: కలెక్టర్ కోయ శ్రీహర్ష

**నారాయణపేట ప్రతినిధి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** ఉపాధి పనుల సోషల్ ఆడిట్ పెరాలపై సమగ్ర విచారణ జరిపించి రుజువైతే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. బుధవారం సోషల్ ఆడిట్ పెరాల పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్‌కుమార్ సుల్తాని యా, జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, డిఎడిఒల తో విడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఉపాధి హామీపనుల్లో సోషల్ ఆడిట్ ద్వారా ఎత్తిచూపిన అవకతవకలు లోపాలకు సంబంధించిన ఆడిట్ పెరాలు డ్రాప్ అవుట్ చేసే అంశంలో సంబంధితులకు స్పీకింగ్ ఆర్డర్ ఇచ్చి తగు చర్యల అనంతరం మాత్రమే డ్రాపవుట్ చేయాలని కలెక్టర్లను సూచించారు. తీవ్రమైన ఆరోపణలకు సైతం చిన్న పెనాల్టీలు లేదా కొంత జరిమానా విధించి వదిలిపెట్టరాదని తెలియజేశారు. స్పందించిన జిల్లా కలెక్టర్ ఇప్పటి వరకు జరిగిన సోషల్ ఆడిట్ పెరాల డ్రాపవుట్‌పై పున: సమీక్షించి అవసరమైన వాటికి స్పీకింగ్ ఆర్డర్ ఇవ్వడం, రికవరీ చేయడం, బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగతుందని తెలియజేశారు. ఈ విడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, డిఆర్‌డిఒ గోపాల్‌నాయక్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్

# ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లు పకడ్బందిగా నిర్వహించాలి..

**- వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లు పకడ్బందిగా నిర్వహిం చాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నద్ధతపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా నిర్వహించారు. గురువారం ఎలక్టరోల్ తుది జాబితా విడుదల చేయడం జరుగుతుందని, ఇంకా ఎపిక్ కార్డులు తీసుకోని వారి నుంచి సేకరణ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ప్రైవేటు, ప్రభుత్వ టీచర్ల మార్కింగ్ ప్రక్రియ పూర్తి చేసి సీఈఓ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాల్సిందిగా సూచించారు. మోల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ఉండాలన్నారు. ఏమైనా ఫిర్యాదులు వస్తే పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. పోలింగ్ కేంద్రాలకు అవసరమైన బ్యాలెట్ బాక్స్‌లు సిద్ధం చేసి పెట్టుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో 14 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశామని, వాటికి అవసరమైన బ్యాలెట్ బాక్స్‌లు సిద్ధం చేసి ఉంచినట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి నిబంధనలకు అనుగుణంగా పకడ్బందిగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ మనుచౌదరి, అదనపు కలెక్టర్ రెవెన్యూ మోతిలాల్, ఆయా శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

# ఉపాధి హామీ పనుల సోషల్ ఆడిట్‌పై సమగ్ర విచారణ

**జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**

**గద్వాల ప్రతినిధి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** ఉపాధి హామీ పనుల సోషల్ ఆడిట్ నేరాలపై సమగ్ర విచారణ జరిపించి ఏ పొరపాట్లు జరగకుండా చూడాలని, తప్పులు జరిగినట్లు తెలిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి సోషల్ ఆడిట్ పెరాల సమగ్ర విచారణపై పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్‌కుమార్ సుల్తానియా, జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్‌లు, డిఆర్‌డిఒలతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉపాధి హామీ పనుల్లో సోషల్ ఆడిట్ ద్వారా చూపించిన అవకతవకలు, లోపాలకు సంబంధించిన ఆడిట్ పెరాలు డ్రాపవుట్ చేసే అంశంలో సంబంధితులకు స్పీకింగ్ ఆర్డర్ ఇచ్చి తగు చర్యలు తీసుకోవాలని, చర్యల అనంతరం మాత్రమే డ్రాపవుట్ చేయాలని కలెక్టర్‌లకు సూచించారు. తీవ్రమైన ఆరోపణలకు సైతం చిన్న పెనాల్టీలు లేదా కొంత జరిమానా విధించి వదిలిపెట్టరాదని తెలిపారు. ఈవిడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు జరిగిన సోషల్ ఆడిట్ పెరాల డ్రాపవుట్‌పై సమీక్షించి అవసరమైన వాటికి స్పీకింగ్ ఆర్డర్ ఇవ్వడం, రికవరీ చేయడం, బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. విడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, ఇంఛార్జి డిఆర్‌డిఒ, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

# ఓటరు జాబితా బ్యాలెట్ పేపర్ల నివేదికలు సకాలంలో పంపాలి..

- **ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరుగా నమోదైన ఉపాధ్యాయుల వివరాలు తక్షణమే అప్లోడ్ చేయాలి..**
- **ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల అధికారుల వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్‌రాజ్**

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, తుది ఓటరు జాబితా బ్యాలెట్ పేపర్ల వెరిఫికేషన్ నివేదికలు సకాలంలో పంపించడంపై జిల్లా ఎన్నికల అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి ఆయన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న జిల్లాల కలెక్టర్ లు, ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటరుగా నమోదైన ఉపాధ్యాయుల వివరాలు ముఖ్యంగా ప్రభుత్వ, ప్రైవేట్ టీచర్ల వివరాలను ఇంకా ఇవ్వవలసిన జిల్లాలలో తక్షణమే అప్లోడ్ చేయాలని చెప్పారు. ఎక్కడైనా ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలు జరిగినట్లయితే సంబందిత బృందాలు తక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. అదే విధంగా బ్యాలెట్ పత్రాలకు సంబందిత బృందాలు తక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. అదే విధంగా బ్యాలెట్ పత్రాలకు సంబందించిన వెరిఫికేషన్ పంపించాలని బ్యాలెట్ బాక్స్‌లను నేరుగా కౌంటింగ్ కేంద్రానికి పంపించే విషయమై తెలిపారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ ఓటర్లుగా నమోదైన ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయుల వివరాలను తక్షణమే అప్లోడ్ చేస్తామని అదే విధంగా ఎపిక్ అనుసంధానం ఇతర ఆదేశాలను పాటించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఏడు పోలింగ్ స్టేషన్ లు ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఆర్డీఓ పద్మావతి, తహసిల్దార్ రాజేందర్ గౌడ్, తదితరులు వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.



వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన కలెక్టర్ తేజస్ నంద్ లాల్ సవార్, అదనపు కలెక్టర్, ఆర్డీఓ

# కాంగ్రెస్‌తోనే సంక్షేమ పాలన సాధ్యం..!

**మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి**

**తెల్కపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రంలో నిరుపేద వర్గాలకు సంక్షేమ పాలన సాధ్యమని మాజీ మంత్రి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగం జనార్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని గట్టు రాయపాకుల గ్రామంలో హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. - మిగతా4లో..



కార్యక్రమంలో మాట్లాడుతున్న నాగం

# 50ఏళ్లు నిండిన.. ప్రతి గొర్రెల కాపరికి పెన్షన్లు..



నట్టల నివారణ మందుల పంపిణీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి



మందులు పంపిణీ చేస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి

**కేసీఆర్ ముందుచూపులో విద్యా, వైద్యంలో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానం..**

**మాంసం ఉత్పత్తిలో తెలంగాణ ముందుంది..**

**రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.**

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో 50ఏళ్లు నిండిన ప్రతి గొర్రెల కాపరికి పెన్షన్లు మంజూరు చేయనుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం వనపర్తి నియోజకవర్గ పరిధిలోని జల్లాఘనపురం, పెబ్బేరు, వనపర్తి మండలాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. వనపర్తి లో జిల్లా పశువైద్య అధికారి కార్యాలయంలో గొర్రెల కాపరులకు మంత్రి నిరంజన్ రెడ్డి నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వ్యవసాయం తరువాత తెలంగాణ గొర్రెలు, పశువుల పెంపకానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని మంత్రి తెలిపారు. దేశంలోనే మాంసం ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్రం ముందుందని కేసీఆర్ ముందుచూపుతోనే ఇది సాధ్యమైందని గొల్ల కురుమల ఆర్థిక బలోపేతానికి సబ్సిడీ గొర్రెలు ఎంతో దోహద పడ్డాయని అన్నారు. గొర్రెల కాపరులు నల్లజాతి పొట్టేళ్ల పెంపకం పై దృష్టి సారించాలని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు రూ.12వేల కోట్లతో గొర్రెల పంపణీ కార్యక్రమానికి ఖర్చు చేయడం జరిగిందిని మంత్రి అన్నారు. ఈ పథకంతో రాష్ట్రంలోని 7లక్షల గొల్ల, కురుమల లబ్ది చేకూరిందని అన్నారు. ఏడాదికి 4సార్లు ఉచితంగా నట్టల నివారణ మందులను పంపిణీ చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామంలో గొర్రెలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. మెంటెపల్లి గ్రామంలో రామాలయం దేవాలయం దగ్గర ధ్వజ స్థంభం, విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమంలో మంత్రి దంపతులు పాల్గొన్నారు. వనపర్తి మండలం పెద్దగూడెం తాండాకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు కృష్ణ నాయక్, రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో ఆయన ఇంటికి వెళ్లి మంత్రి కృష్ణా నాయక్ ను పరామర్శించారు. పెబ్బేరు పట్టణంలో 5వ వార్డు కౌన్సిలర్ గోపిబాబు 150మంది కార్యకర్తలతో మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. అంతకుముంతు మంత్రి క్యాంపు కార్యాలయంలో జల్లాఘణపురం మండలం ఎమ్మార్పీఎస్ నాయకులు యాదగిరి, వెంకటేష్, చెన్నయ్య, యాదయ్య తదితరులు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు.



బీఆర్ఎస్ లో చేరుతున్న పెబ్బేరు పట్టణవాసులు



మెంటెపల్లి గ్రామంలో ధ్వజస్థంభం ప్రతిష్ట పూజలో కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి నిరంజన్ రెడ్డి దంపతులు

# మారని నివేదిక...

- అభివృద్ధికి అమడదూరం...
  మూగబోయిన ప్రతిపక్షం...
- భజన పరులుగా పాలక వర్గం...




ఎంపీడీఓ కార్యాలయం

**వంగూరు, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** ప్రతి 3 నెలలకు ఒకసారి నిర్వహించే సర్వసభ్య సమావేశంలో మండల అధికారులు తమ శాఖలకు సంబంధించి నిర్వహించే పనుల పురోగతిపై అందించే నివేధిక గత కొన్ని సంవత్సరాలు గడిచినప్పటికి ఏ మాత్రం మార్పు లేకపోవడం, అధికారులు నిర్వహించే పనులు గత 3 సంవత్సరాల క్రితం పురోగతి అని చూయించిన పనులు నేటికి పురోగతిగానే నివేధికలో పొందు పరుస్తున్నారే తప్ప పనులు పూర్తయ్యాయని నివేధికలో చూయించడం లేదు. అధికారుల నిర్లక్ష్యం, పాలకుల అలసత్వం, ప్రతిపక్షం నిద్ర వ్యవస్థలో ఉన్నందున మండలంలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా అభివృద్ధి పనులకు ఆటంకం కలుగుతోంది. సర్వసభ్య సమావేశం గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు నిర్వహిస్తే అధికారులు తయారు చేసిన నివేదికను చదివి వినిపిస్తున్నారు కానీ సమస్యలను ఎందుకు పరిష్కరించడం లేదని ప్రశ్నించాల్సిన ప్రతిపక్షం నోరు మెదపకపోవడంలో అంతార్యమేమిటనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రతిపక్షానికి సంబంధించిన ఎంపీటీసీలు, సర్పంచ్‌లు సర్వసభ్య సమావేశానికి హాజరు కాకపోవడం విశేషంగా మారుతోంది. పాలకులు, అధికారులు గ్రామాలను అభివృద్ధి పర్చాల్సింది పోయి తానే అంటే... తందాన అన్నట్లుగా అధికారులు, పాలకులు నిమ్మకు నీరెత్తినట్లు నిర్లక్ష్యం వహిస్తూ అభివృద్ధి పనుల్లో అలసత్వం వహిస్తుంటే సర్వసభ్య సమావేశంలో నిలదీయాల్సిన ప్రతిపక్షానికి కూడా ప్రశ్నించాల్సిన సమయం ఉన్నప్పటికి నోరు మెదపకపోవడం మండల ప్రజలకు శాపంగా మారింది. ఎన్నికల సమయంలో నేను గెలిస్తే మండలానికి అది చేస్తాం.. ఇది చేస్తామని ప్రగల్భాలు పలుకుతున్న నాయకుల మాటలు నమ్మి ఓట్లేసి గెలిపించిన అమాయక ప్రజలకు పాలక, ప్రతిపక్షం అన్యాయం చేస్తున్నారే తప్ప ప్రజా సమస్యలను పట్టించుకున్న పాపన పోలేదని చెప్పుకోవచ్చు. ప్రతి సర్వసభ్య సమావేశంలో మిషన్ భగీరథ, విద్యుత్ రహదారులపై చర్చలు కొనసాగినప్పటికి మరో 3 నెలల తర్వాత నిర్వహించే సర్వసభ్య సమావేశంలో అదే చర్చ కొనసాగుతుంది తప్ప మరే మార్పులు ఉండవు. సర్వసభ్య సమావేశంలో పనులు నిర్వహించకపోతే, ప్రజలకు అందుబాటులో ఉండకపోతే చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేస్తున్నారే తప్ప సమావేశం ముగిసిన తర్వాత యదావిధిగా అధికారులు, పాలకులు తమ పనులు తాము కానిస్తున్నారు. పనులపై నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవడంలో మాత్రం పాలకులు వెనుకంజ వేస్తున్నారు. సర్వసభ్య సమావేశానికి హాజరు కావాల్సిన అన్ని శాఖల అధికారులు రాకపోయిన పట్టించుకోవాల్సిన నియోజకవర్గ, మండల ప్రజా ప్రతినిధులులేమి పట్టనట్లు వ్యవహరిస్తూ కంటి తుడుపు మందలింపులు చేస్తూ చేతులు దులుపుకుంటున్నారే తప్ప ఆచరణలో మాత్రం పెట్టడం లేదు.

**నేడు మండల సర్వసభ్య సమావేశం...**

వంగూరు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ భీమమ్మ అధ్యక్షతన గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు హజరై ప్రజల సమస్యలపై చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేసేందుకు సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సకాలంలో సమావేశానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు హజరై విజయవంతం చేయాలని ఎంపీడీఓ భాస్కర్ పేర్కొన్నారు.

# అడ్డాకుల పెద్ద చెరువు జలపూజ చేసిన ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి..

**అడ్డాకుల, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** అడ్డాకుల మండల కేంద్రంలో పెద్ద చెరువుకు 70ఏళ్ల కల నెరవేరిన సందర్భంగా కెఎల్ఐ బ్రాంచ్ కెనాల్ ద్వారా వచ్చే సాగునీటి కాల్వకు జల పూజ చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాలు 60 ఏళ్ల పరిపాలనలో చేయని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి పట్టుదలతో బీడు భూములను పచ్చని పంటలతో కెఎల్ఐ బ్రాంచ్ కెనాల్ ద్వారా కృష్ణా నది జలాలు 700 ఫీట్లు ఎత్తిపోస్తూ ఘణపూర్ బ్రాంచ్ ద్వారా మన అడ్డాకుల పెద్ద చెరువుకు సాగు నీరు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ సీఎం కేసీఆర్, వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమ గ్రామానికి సాగునీటి రావడంతో తెలంగాణ రాష్ట్ర సీఎం, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ లకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యనరకమంలో డీఈ సత్యనారాయణ రెడ్డి, జడ్పీటీసీ నల్లమద్దిరాజ్ శేఖర్ రెడ్డి, రైతు బంధు అధ్యక్షులు తిరుపతి రెడ్డి, మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు జితేందర్ రెడ్డి, మండల కోఆప్షన్ ఖాజా గోరి, స్థానిక గ్రామ సర్పంచ్ మంజుల భీమన్న యాదవ్, వివిధ గ్రామాల సర్పంచులు వివిధ గ్రామాల ఎంపీటీసీ లు, రైతులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల



అడ్డాకుల పెద్ద చెరువుకు పూజ చేస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

# కళ్యాణం... కమనీయం...



కళ్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి దంపతులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ మండలంలోని కుమ్మెర జాతరలో భాగంగా కుమ్మెర గట్టు మల్లన్న స్వామి కళ్యాణోత్సవాన్ని అంగరంగా వైభవంగా భక్తులు నిర్వహించారు. ప్రతి ఏటా కుమ్మెర గట్టు మల్లన్న స్వామి కన్నుల పండువగా నిర్వహిస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు. కళ్యాణ వేదికను పుష్పాలతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. కళ్యాణోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి జమునరాణి దంపతులు, మున్సిపల్ చైర్మన్ కల్పన భాస్కర్‌గౌడ్‌లు కళ్యాణోత్సవ వేడుకలో పాల్గొని కళ్యాణోత్సవాన్ని తిలకించారు. ఆలయ మూల విరాట్‌ను నూతన వస్త్రాలతో అలంకరించి కళ్యాణ ఘట్టను కొనసాగించారు. స్వామి వారికి కళ్యాణ తలంబ్రాలు, పట్టు వస్త్రాలను సమర్పించారు. వేద పండితుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామి వారికి అభిషేకం, అలంకరణతో పాటు వేదమంత్రోచ్ఛరణల మధ్య దాదాపు 2 గంటల పాటు స్వామి కళ్యాణోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. కళ్యాణోత్సావానికి పట్టణ వాసులు అధిక సంఖ్యలో తరలివచ్చి కళ్యాణాన్ని కనులారా వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతి ఒక్కరు యాంత్రిక జీవితానికి అలవాటు పడి దైవ మార్గానికి దూరమవుతున్నారని, ప్రతి ఒక్కరు దైవమార్గాన్ని అనుసరిస్తే కుటుంబంలో, సమాజంలో సుఖ శాంతులు విరజిల్లుతాయని ఆయన పేర్కొన్నారు. సుఖమయమైన జీవితాన్ని మానవులు అలవర్చుకోవాలని, అలాంటి జీవితం ఒక్క అధ్యాత్మిక శక్తి ద్వారానే లభిస్తోందన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.



కళ్యాణోత్సవానికి హాజరైన పట్టణ వాసులు

వార్త విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దినపత్రిక వార్తలో వివిధ మండలాలకు పనిచేయుటకు విలేకరులు కావలెను.

విలేకరులు కావాల్సిన ప్రాంతాలు

మహబూబ్‌నగర్ జిల్లా :
మహబూబ్‌నగర్ టౌన్, మహబూబ్‌నగర్ రూరల్, మహబూబ్‌నగర్ క్రైం, రాజాపూర్, భూత్పూర్, బాలానగర్, హన్వాడ

అర్హత : ఇంటర్, డిగ్రీ తెలుగు భాషపై పట్టు, సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలి

ఇంటర్వ్యూ తేది:
తేది: 25.02.2022 (శనివారం) ఉదయం 11 గం.కు జడ్చర్ల యూనిట్ కార్యాలయం నందు ఇంటర్వ్యూకు హాజరు కాగలరు.

సెల్ : 9441615424

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** కల్వకుర్తి నియోజకవర్గంలోని మాడ్గుల మండలం నల్లవారుపల్లి గ్రామానికి చెందిన జంగమ్మ, మల్లమ్మ, ప్రేమలతలకు మంజూరైన రూ.1,80 లక్షల చెక్కులను ఎమ్మెల్సీ నివాసంలో, కొల్కులపల్లి గ్రామానికి చెందిన ఎస్.జంగయ్యకు రూ.30వేలు, వెంకటయ్యకు మంజూరైన రూ.38వేలు, మాడ్గుల మండల కేంద్రానికి చెందిన పి.జంగయ్యకు మంజూరైన రూ.29వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మాడ్గుల మండల కేంద్రంలో నాగర్‌కర్నూల్ జిల్లా జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్‌తో కలిసి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ సీఎం సహాయనిధి అంటే ఇంతకు ముందు ఎవ్వరికి తెలియదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ సీఎం సహాయనిధి ధరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి కొంత ఆర్థిక సహాయం అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు ఉన్నారు.

## సమాజహితమే నామతం..



**నేపాల్ సైకిల్ యాత్రికుడు రాజ్‌కుమార్**

**తెల్కపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** సమాజ హితమే నా మతం అని అంతరాలు లేని ఆధ్యాత్మిక భావనతో శాంతియుత జీవనం, సమాజాభివృద్ధి సాధ్యమని నేపాల్ రాష్ట్రానికి చెందిన సైకిల్ యాత్రికుడు రాజ్‌కుమార్ అన్నారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు 8 నెలలుగా సైకిల్ యాత్ర చేపట్టిన రాజ్‌కుమార్ సైకిల్ యాత్రలో భాగంగా శ్రీశైలం జ్యోతిర్లింగ దర్శనానికి బుధవారం మండల కేంద్రానికి చేరుకోవడంతో తెల్కపల్లి మండల సింగిల్‌విండో వైస్ చైర్మన్ మామిళ్లపల్లి యాదయ్య, క్రాంతి హోటల్ నిర్వాహకులు రాజ్‌కుమార్‌కు స్వాగతం పలికి అల్పాహారం, పండ్లు పంపిణీ చేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో వైస్ చైర్మన్ ఎం.యాదయ్యతో పాటు రాధాకృష్ణ, స్టాలిన్, శంకర్, గోపి, ఈశ్వర్, సుధాకర్, రాము, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అంధత్వ రహిత నివారణకు కంటి వెలుగు కార్యక్రమం



**కల్వకుర్తి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అంధత్వ రహిత నివారణకు రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పేర్కొన్నారు. కల్వకుర్తి పట్టణంలోని 13వ వార్డులో సాగర సంఘం భవన్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని కౌన్సిలర్ తలసాని సౌజన్య జనార్ధన్‌రెడ్డితో కలిసి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. గాంధీనగర్, వాసవీనగర్ కాలనీల్లోని ప్రజలు వినియోగించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్‌కుమార్, పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి, కౌన్సిలర్ ఎడ్మ బోజిరెడ్డి, ఆసుపత్రి సిబ్బంది, మెప్మా సిబ్బంది తదితరులు ఉన్నారు.

## గొర్లు,మేకలకు నట్టలనివారణ మందులు పంపిణీ



**దేవరకద్ర, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలో బుధవారం గొర్లు,మేకలకు నట్టలనివారణ మందులు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పశువైద్యాధికారి జీషాన్‌అలి అధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని లక్ష్మీపల్లి, దేవరకద్ర, కోయిల్‌సాగర్, పేరూర్ గ్రామాలలో గొర్లు,మేకలకు నట్టలనివారణ మందులు పంపిణీ చేశారు. మొదటిరోజు 18917 గొర్లు,మేకలకు నట్టలనివారణ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్యసిబ్బంది గొర్లు,మేకల కాపరులు పాల్గొన్నారు. వచ్చేనెల 3 వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పశువైద్యాధికారి జీషాన్‌అలి తెలిపారు. కావున ఆయా గ్రామాల గొర్లు,మేకల కాపరులు,యజమానులు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

## మానిక్‌రెడ్డి గెలుపు విద్యాభివృద్ధికి మలుపు...




**వీపనగండ్ల, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** వీపనగండ్ల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా టీఎస్‌యుటిఎఫ్ బలపరిచిన మాణిక్ రెడ్డి ని గెలిపిస్తేనే విద్యాభివృద్ధికి దోహదపడుతుందని టీఎస్‌యుటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి రవిప్రసాద్ గౌడ్, కృష్ణయ్య అన్నారు. బుధవారం మండలంలోని కల్వరాల, సంగినేనిపల్లి హై స్కూల్, మండలంలోని జూనియర్ కాలేజ్, కేజీబీవీ లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్య పరిష్కారానికి నికరంగా పోరాటం చేస్తున్న మాణిక్ రెడ్డి కి ప్రాధాన్యతల ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యనరకమంలో టీచర్స్, పి.శ్రీనివాసులు, బాలీశ్వర్, కృష్ణ, శరత్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**నవాబ్‌పేట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** నవాబ్‌పేట మండలం ఇప్పటూర్ గ్రామంలో బెస్త బుచ్చయ్య అనారోగ్యం కారణంగా మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెస్త సూరి అనిరుధ్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. తనవంతు సాయంగా రూ. 5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆర్థిక సహాయాన్ని అందజేసిన వారిలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెస్తసూరి, మంచల కుమార్, వెంకటయ్య, కృష్ణ, దశరథ్, నాగయ్య, మాసమొళ్ల వెంకటయ్య తదితర గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల చేతుల మీదుగా మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు.

## అన్నదానం... మహాదానం



**కల్వకుర్తి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** అన్నదానం మహదానమని లయన్స్‌క్లబ్ కల్వకుర్తి అధ్యక్షులు లయన్ కలిమిచెర్ల రమేష్, ప్రభుత్వాసుపత్రి వైద్యులు డాక్టర్ శివరాంలు అన్నారు. బుధవారం ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం వచ్చిన బాలింతలు, గర్భిణీ స్త్రీలకు, రోగులకు లయన్స్‌క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం అధ్యక్షులు లయన్ కలిమిచెర్ల రమేష్ మాట్లాడుతూ లయన్స్ ఇంటర్నేషనల్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమం 210 దేశాల్లో నిర్వహిస్తున్నామన్నారు. కల్వకుర్తి క్లబ్ ఆధ్వర్యంలో ఇప్పటికే 10 కార్యక్రమాలు నిర్వహించామన్నారు. రాబోయే రోజుల్లో మరో 30 అన్నదాన కార్యక్రమాలకు రూపకల్పన చేశామన్నారు. 320 మందికి అన్నదాన కార్యక్రమం చేశామన్నారు. కార్యక్రమంలో దాత జూలూరి ప్రకాష్, క్లబ్ ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, క్లబ్ సభ్యులు మిర్యాల శ్రీనివాస్‌రెడ్డి, గుబ్బ కిషన్, గోవింద్ శ్రీనివాస్, అశోక్, పూరి రమేష్, బాదం రాఘవేందర్, రవి తదితరులు ఉన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం..



**నవాబ్‌పేట, ఫిబ్రవరి22 ప్రభాతవార్త :** మండలంలోని ఇప్పటూర్ గ్రామానికి చెందిన బెస్తబుచ్చయ్య(30) చిన్నతనంలోనే అనారోగ్యంతో మృతి చెందాడు. మృతికి సంతా పం తెలుపుతూ అంత్యక్రియల ఖర్చుల కోసం బాధిత కుటుంబ సభ్యులకు రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.

# ప్రతి ఒక్కరికి ఆచరణీయం.. సంత్ సేవాలాల్ చూపిన సన్మార్గం..

**-గిరిజనుల ఆరాధ్యదైవం సంతు సేవాలాల్ మహారాజ్ -నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి**




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి



ఊరేగింపులో నృత్యాలు చేస్తున్న గిరిజన మహిళలు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** గిరిజనుల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ మహారాజ్ అని, సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన సన్మార్గం ప్రతి ఒక్కరికి ఆచరణీయమని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం నాగర్‌కర్నూల్ పట్టణంలోని లాహిరి గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి వేడుకలను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన భోగ్ భాండారా కార్యక్రమానికి ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ శాంతకుమారి, మున్సిపల్ చైర్మన్ కల్పన భాస్కర్‌గౌడ్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంతు సేవాలాల్‌ను యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి గిరిజనులు పాలించే విధంగా చేయడం జరిగిందన్నారు. గిరిజన తండాల్లో మూఢ నమ్మకాలను సేవాలాల్ మహారాజ్ పారద్రోలారని, గిరిజనుల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. సమాజానికి నిజమైన సేవకుడు సేవాలాల్ మహారాజ్ అని, గిరిజనుల అభివృద్ధి కోసం పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను చేపట్టిందన్నారు. అంతకు ముందు నాగర్‌కర్నూల్ పట్టణంలోని ప్రధాన రహదారుల గుండా బంజారా గోర్ భాయి సోదరులు, మహిళలు సేవాలాల్ మహారాజ్ ఊరేగింపు ర్యాలీని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బంజారా నాయకులు తదితరులు ఉన్నారు.

### ఉపాధి హామీ పనుల సోషల్ ఆడిట్ పేరాలపై

# సమగ్ర విచారణ నిర్వహించాలి...

**-వీడియో కాన్ఫరెన్స్‌లో పంచాయతీ రాజ్ ప్రిన్సిపల్ సెక్రటరి సందీప్‌కుమార్ సుల్తానీయ**



వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పిస్తున్న పంచాయతీ రాజ్ ప్రిన్సిపల్ సెక్రటరి సందీప్‌కుమార్ సుల్తానీయ



వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి హాజరైన కలెక్టర్, అదనపు కలెక్టర్, ఆయా శాఖల అధికారులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** ఉపాధి హామీ పనుల సోషల్ ఆడిట్ పేరాలపై సమగ్ర విచారణ జరిపించి తప్పులు జరిగినట్లు తెలిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అన్నారు. బుధవారం సోషల్ ఆడిట్ పేరాల పంచాయతీ రాజ్ ప్రిన్సిపల్ సెక్రటరి సందీప్‌కుమార్ సుల్తానీయ జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, డీఎడీఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా నిర్వహించారు. ఉపాధి హామీ పనుల్లో సోషల్ ఆడిట్ ద్వారా ఎత్తి చూపిన అవకతవకలు, లోపాలకు సంబంధించిన ఆడిట్ పేరాలు డ్రాప్ అవుట్ చేసే అంశంలో సంబంధితులకు స్పీకింగ్ ఆర్డర్ ఇచ్చి తగు చర్యల అనంతరం మాత్రమే డ్రాప్ అవుట్ చేయాలని కలెక్టర్లను సూచించారు. తీవ్రమైన ఆరోపణలకు సైతం చిన్న జరిమానాలు విధించి వదిలి పెట్టరాదని తెలియజేశారు. స్పందించిన జిల్లా కలెక్టర్ ఇప్పటి వరకు సోషల్ ఆడిట్ పేరాల డ్రాప్ అవుట్‌పై పునఃసమీక్షించి అవసరమైన వాటికి స్పీకింగ్ ఆర్డర్ ఇవ్వడం, రికవరి చేయడం, బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ మనుచౌదరి, డీఆర్‌డీఓ నర్సింగ్‌రావు, ఇతర శాఖల అధికారులు ఉన్నారు.

# తెలంగాణ ఉద్యమంలో అల్లం పద్మ పాత్ర గొప్పది..

**- ఉద్యమ కెరటాలను యాది చేసుకోవడం మనధర్మ**



అల్లం పద్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** మలిదశ తెలంగాణ ఉద్యమంలో అల్లం పద్మ పాత్ర గొప్పదని టీయూడబ్ల్యూజే హెచ్ 143 జిల్లా అధ్యక్షులు ఎం.చంద్రశేఖర్‌రావు, తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల సంఘం గౌరవ అధ్యక్షులు శేఖరాచారి, జిల్లా అధ్యక్షులు ఖానాపురం ప్రదీప్, రాష్ట్ర నాయకులు ఉమాశంకర్‌లు అన్నారు. టీయూడబ్ల్యూజే హెచ్ 143 రాష్ట్ర అధ్యక్షులు, మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ సతీమణి అల్లం పద్మ మొదటి వర్ధంతిని పురస్కరించుకొని నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆమె చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో అల్లం నారాయణకు తోడుగా నిలుస్తూ ఉద్యమంలో వెన్నంటి ముందుకు సాగారన్నారు. తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన ఉద్యమకారుల తల్లిదండ్రులకు బాసటగా నిలుస్తూ అమ్మల సంఘం ఏర్పాటు చేసి వారిలో మనోధైర్యాన్ని కల్పిస్తూ ఉద్యమ స్ఫూర్తిని రగిల్చిన ధీర వనిత అల్లం పద్మ అని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో భర్త అల్లం నారాయణకు అండగా నిలవడం ద్వారా జర్నలిస్టుల హక్కులు సాధించుకున్నామన్నారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు సాయిలు సాగర్, సాజిద్‌తో, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, ఫోటో, వీడియో జర్నలిస్టులు తదితరులు ఉన్నారు.

# గొర్రెలు, మేకలకు నట్టల మందులు తాగించుకోవాలి..

**-జిల్లా పశువైద్య మరియు పశు సంవర్ధక శాఖ అధికారి**



నట్టల నివారణ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జిల్లా పశువైద్యాధికారి రమేష్

**వెల్దండ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** జిల్లాలోని అన్ని గ్రామాల్లో నేటి నుంచి ఈ నెల 28 వరకు నిర్వహించే ఉచిత నట్టల నివారణ మందుల కార్యక్రమాన్ని గొర్రెల మరియు మేకల పెంపకం దారులు ఉపయోగించుకొని వారి మందులకు నట్టల నివారణ చేయించుకోవాలని జిల్లా పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జి.వి.రమేష్ అన్నారు. వెల్దండ మండలం రాఘాయిపల్లి గ్రామంలో నట్టల నివారణ కార్యక్రమాన్ని జిల్లా పశువైద్యాధికారి రమేష్ ప్రారంభించి మాట్లాడారు. నట్టల నివారణ మందులు తాగించడం వలన జీవాలు ఆరోగ్యంగా ఉంటాయని, ఇతరత్ర వ్యాధులు ధరి చేరవని, ప్రతి గొర్రె కనీసం 2 కిలలో బరువు పెరుగుతుందని, ఆరోగ్యమైన పిల్లలకు జన్మనిస్తాయన్నారు. జీవాలలో ఈతల మధ్య కాలం తగ్గుతుందని, ఒకటి కంటె ఎక్కువ పిల్లలు పుట్టే అవకాశాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో భాగంగా వెల్దండ మండలంలోని పల్గుతాండ, చౌదర్‌పల్లి, శంకర్‌కొండ తాండ గ్రామాల్లో నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా పశువైద్యాధికారి రమేష్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు అచ్చాలు, గాలమ్మ, కోమ్టి, బక్యనాయక్, ఎంపీటీసీ మోతిలాల్‌నాయక్, మండల పశువైద్యాధికారి శ్యాంసుందర్, గ్రామ ప్రాథమిక గొర్రెల కాపరులు అధ్యక్షులు కొండలు, సిబ్బంది నరేష్‌రెడ్డి, నరసింహ, ఫణిందర్‌రెడ్డి, శ్రీనివాసులు, తిరుపతయ్య, సాయిబాబా, బాలు, రైతులు మెండె బాలయ్య, శవ్వ పెంటయ్య, మెండె జంగయ్య, మహేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# బీజేపీ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలి..

**కేసీఆర్ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేస్తున్న విషయాన్ని ప్రజలకు వివరించాలి..**




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఇంచార్జీ బోసుపల్లి ప్రతాప్

**వనపర్తి టౌన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గం మంగళవారం 22వ వార్డులో నిర్వహించిన శక్తి కేంద్ర కార్నర్ మీటింగ్ నిర్వహించిన కార్యక్రమంలో వనపరిసత జిల్లా ఇంచార్జీ బోసుల్లి ప్రతాప్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బీజేపీని క్షేస్థాయిలో బలోపేతం చేయాలని కేసీఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిన విషయాన్ని ప్రజలకు వివరించాలని పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు నాయకులందరు కష్టపడాలని, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు మాయమాటలతో సీఎం కేసీఆర్ ప్రజలకు మోసం చేసునతన్నారని అన్నారు. సొంత జాగాలో ఇల్లు కట్టుకుంటే రూ.5లక్షలు ఇస్తామని ప్రకటించి నేడు రూ.3లక్షలు ఇస్తాం అంటున్నారని అన్నారు. ధరలు పెరుగుతున్నాయా లేక తగ్గుతున్నాయని ప్రశ్నించారు. నేటికి రైతులకు రుణమాఫీ చేయలేదని అన్నారు. ఉచిత ఎరువులు ఇస్తామని అమలు చేయలేదని అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత అవినీతి లేని పాలన అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యనరకమంలో శక్తి కేంద్రం ఇంచార్జీ మోహన్ సాగర్, సహించార్జీ రాజు, బూత్ అధ్యక్షులు రఘు సాగర్, జిల్లా మీడియా సెల్ బచ్చురామ్, వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి రాయన్న సాగర్, అసెంబ్లీ ఫుల్ టైమర్ అరవింద్, ఇతర నాయకులు పాల్గొన్నారు.



## శుభకార్యానికి హాజరైన ప్రశాంత్‌రెడ్డి

**దేవరకద్ర, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** నర్వ మండలంలో మంగళవారం రాత్రి జరిగిన ఓ శుభకార్యానికి దేవరకద్రకు చెందిన టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కొండ ప్రశాంత్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా చెన్నయ్య కూతురి డోలారోహణ కార్యక్రమానికి హాజరై చిన్నారిని ప్రశాంత్‌రెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కేపీఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

## నాబార్డు ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు



**జడ్చర్ల, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** రైతు ఉత్పత్తిదారుల కంపెనీ డైరెక్టర్లకు నాబార్డు వారి ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా సిఎస్‌ఎ నిర్వహణలో శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణా తరగతులు జడ్చర్ల పట్టణంలోని డిసిసిబి సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్ రామ్మూర్తి రైతు ఉత్పత్తిదారుల సంఘాల ప్రతినిధులకు సేంద్రీయ వ్యవసాయంపై జీవన ఎరువుల ఉపయోగాలపై వివరించారు. అదేవిధంగా హైద్రాబాద్‌కు చెందిన సూరజ్ అగ్రిటెక్ కంపెనీ ప్రతినిధి దశరథం సేంద్రీయ వ్యవసాయంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రైతు ఉత్పత్తి దారుల సంఘాల సిఈఓలు, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈదమ్మ మందాత ఉత్సవాలు...



**కల్వకుర్తి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో వెలిసిన ఈదమ్మ మందాత ఆలయంలో బ్రహ్మోత్సవాలు అంగరంగా వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా కల్వకుర్తి బీఆర్ఎస్ నాయకులు బృంగి ఆనంద్‌కుమార్, మాజీ సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ షాన్‌వాజ్‌ఖాన్‌లు ఈదమ్మ మందాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

## వివాహవేడుకల్లో పాల్గొన్న ఏపి మంత్రి,యంపీ



**దేవరకద్ర, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం పుట్టపల్లిలో బుధవారం జరిగిన ఓ వివాహానికి ఏపి వైఎస్సార్‌సిపి పంచాయత్‌రాజ్ శాఖ, భూగర్భశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి, రాజంపేట యంపీ మిథున్‌రెడ్డి హాజరయ్యారు. గ్రామంలో జరిగిన శ్రీనివాసులు దంపతుల వివాహానికి వారు హాజరై నూతన వధూవరులను ఆశిర్వదించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాసరావు, యంపీటీసీ కిష్టన్న, ఇస్రంపల్లి సర్పంచ్ శివరాజ్, నాయకులు తుమ్మల శేఖర్‌రెడ్డి, గాండ్ల శ్రీకాంత్, పుట్టపల్లి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గోమాతసేవలో బిజేపి జిల్లా కార్యదర్శి



**దేవరకద్ర, ఫిబ్రవరి 22 ప్రభాత వార్త:** తిరుపతిలో సమీపంలోని శ్రీకాళహస్తివద్ద బుధవారం దేవరకద్ర మండలం పెద్దగోప్లాపూర్‌కు చెందిన బిజేపి జిల్లా కార్యదర్శి కొత్తకాపు నారాయణరెడ్డి గోమాత పూజలు నిర్వహించారు. అలాగే వాటికి కావలసిన పచ్చిమేతను అందజేసి కాసేపు గోమాతలను సేవలు చేశారు.

## గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు పంపిణీ



**మూసాపేట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** మూసాల మండల కేంద్రంలోని వెటర్నరీ డా. మధుసూదన్ ఆధ్వర్యంలో బుధవారం 3015 గొర్రెలు, 185 మేకలకు నట్టల నివారణ మందులు వేశారు. కార్యక్రమంలో వెటర్నరీ డా. మధుసూదన్, చంద్రమోహన్‌గౌడ్, గొర్రెల కాపరులు తదితరులు పాల్గొన్నారు.

## కౌకుంట్ల తహశీల్దార్‌గా బ్రహ్మం



**దేవరకద్ర, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** దేవరకద్ర ఉమ్మడి మండలంలో కొత్తమండలంగా ఏర్పడ్డ కౌకుంట్ల తహశీల్దార్‌గా బ్రహ్మం బుధవారం పదవి భాద్యతలు చేపట్టారు. ఇంతవరకు ఇంచార్జి తహశీల్దార్‌గా శివరాజ్ కొనసాగారు. అయితే పదవిభాద్యతలు చేపట్టిన తహశీల్దార్ బ్రహ్మంకు ఉపసర్పంచ్ యువసేన సభ్యులు శాలువాతో సత్కరించారు. ఆ కార్యక్రమంలో యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌ధరలు

**రూ.7020 ధర పలికిన కింటాల్ కందులు**

**దేవరకద్ర, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు బుధవారం 3 కింటాళ్ళ కందులను రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ కందులకు అత్యధికంగా రూ.7020 ధర పలికింది. అలాగే అతి తక్కువగా కూడ అంతే ధర పలికింది. అలాగే 380 కింటాళ్ళ ఉల్లిని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. కింటాల్ ఉల్లికి అత్యధికంగా రూ.1200 ధర పలికింది. అలాగే అతితక్కువగా రూ.660 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## జింక్ లోపంతో దిగుబడి తగ్గుదల: డీఏవో వెంకటేశ

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి22, ప్రభాతవార్త :** యాసంగిలో ముఖ్యంగా జింక్ లోపం వల్ల పంట దిగుబడి తగ్గుతుందని డీఏవో వెంకటేశ్ తెలిపారు. రాజాపూర్ మండలం చెన్నవెల్లి గ్రామంలో ఆయన క్షేత్ర స్థాయిలో వరి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన పొలంలో జింక్ ధాతు లోపం ఉంటే లీటరు నీటిలో 2గ్రాముల జింక్ సల్ఫేట్,5రోజులపాటు 2నుంచి 3సార్లు పిచికారీ చేయాలని సూచించారు. వరిలో మొగి పురుగు ఉధృతి ఎక్కువగా ఆశించి పంటను నాశనం చేస్తుందని, తగు చర్యలు తీసుకోవాలన్నారు. దీనిని నివారించడానికి వరి నాటిన 15 రోజుల నుంచి 40 రోజుల దశలో ఉన్న పైర్లలో కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4జి గుళికలు లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 4కిలోలు ఎకరానికి చొప్పున 25కిలోల పొడి ఇసుకతో కలిపి బురద పదునులో వేయాలనని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మేఘనాథ్, రైతుబంధు గ్రామాధ్యక్షుడు కృష్ణారెడ్డి, సర్పంచ్ వెంకటరాంరెడ్డి, గ్రామస్తులు వీరస్వామి, నర్సింహారెడ్డి, రమేశ్‌రెడ్డి, లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.



## శక్తి కేంద్ర కార్నర్ సమావేశం..

**ధరూర్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శక్తి కేంద్ర ఇంఛార్జి కిష్టప్ప రామ్‌రెడ్డిల ఆధ్వర్యంలో కార్నర్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గద్వాల అసెంబ్లీ కన్వీనర్ టి.రామాంజనేయలు పాల్గొన్నారు. కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు కిష్టప్ప, జిల్లా బిజెవైఎం అధ్యక్షులు ఎం. వెంకటేశ్వర్‌రెడ్డిలు పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన అశేష జనవాహినిని ఉద్దేశించి మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వ పథకాలు ఆయుష్మాన్ భారత్, ఇన్సూరెన్స్, సుకన్య సమృద్ధి పథకాలు అందరూ సద్వినియోగ పరచుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాజేష్, సీనియర్ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి,వేమారెడ్డి, హన్మంతరాయ, సురేష్, బూత్ అధ్యక్షులు, బూత్ సభ్యులు, బిజెపి కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఆంజనేయస్వామి గర్భగుడి నిర్మాణపనుల ప్రారంభం

**దేవరకద్ర,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** జిల్లాలో పేరెన్నికగన్న దేవరకద్ర మండలం చిన్నరాజమూర్ శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం గర్భగుడి నిర్మాణపనులను బుధవారం ప్రారంభించారు. దాదాపు 40 లక్షలతో దేవస్థానం గర్భగుడి పునర్నిర్మాణపనులను గత కొన్ని రోజులుగా చేపడుతున్నారు. అందులో భాగంగానే ఈ గర్భగుడి నిర్మాణసనులను శాస్త్రోక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవస్థానంలో శంకుపూజతో పాటు ఏకశిలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే గణపతి,నవగ్రహ తదితర పూజా కార్యక్రమాలను కూడ సాంప్రదాయరీతిలో నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకులు పరిమళాచారి, వంశపారంపర్య అర్చకులు రాఘవేంద్రాచారి,రామాచారి,భీమాచారి,హన్మేష్‌చారి తదితరులు పాల్గొన్నారు.



## బడుగుల బతుకుల్లో మార్పు రావాలంటే బిజెపి అధికారంలోకి రావాల్సిందే

**మండల బిజెపి నాయకులు రాగి రాజేందర్**

**బిజినేపల్లి,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాల బతుకుల్లో మార్పు రావాలంటే బిజెపి అధకారంలోకి వస్తేనే సాధ్యమవుతుందని బిజెపి మండల నాయకుడు రాగి రాజేందర్ అన్నారు. మండలంలోని మహదేవునిపేట గ్రామంలో బుధవారం ప్రజాగోస బిజెపి భరోసా కార్నర్ సమావేశాన్ని మండల అధ్యక్షుడు భూషయ్య ఆధ్వర్యంలో నిర్వహించి మాట్లాడారు. కరోనా కష్టకాలంలో దేశంలోని ప్రతి ఒక్కరికి ఉచితంగా కరోనా వ్యాక్సిన్లు కేంద్ర ప్రభుత్వం అందించి ప్రాణాలు నిలబెట్టిందని కొనియాడారు.రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో స్మశాన వాటికలను రైతు వేదికలను నిర్మించి వాటిని తామే నిధులు కేటాయించి నిర్మించినట్లు అబద్దాలు చెబుతున్నారని విమర్శించారు. తప్పుడు ఆరోపణలు అవినీతికి పాల్పడుతూ ప్రజలను అన్ని రకాలుగా మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోని ముస్లింలకు రక్షణగా నిలబడి వారిని అక్కున చేర్చుకుని అభివృద్ధికి బాటలు పరుస్తున్నది బిజెపి పార్టీ అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీని అత్యధిక స్థానాల్లో గెలిపించి టిఆర్ఎస్ నాయకులకు బుద్ధి చెప్పాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెడనూరి దిలీప్ ఆచారి, జిల్లా నాయకులు నారాయణచారి, మాజీ ఎంపిటిసి సభ్యురాలు వరలక్ష్మి, రమేష్‌గౌడ్, బాలస్వామి, గుడ్లనర్వ పర్వతాలు, రాముయాదవ్, లక్ష్మినారాయణ తదితరులు ఉన్నారు.



## యువత క్రీడా రంగంలో రాణించాలి

**ఓపెన్ టూ కబడ్డీ పోటీలు ప్రారంభించిన నెట్టెంపాడు గోవిందు**

**ధరూర్,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో మహాశివరాత్రి సందర్భంగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఓపెన్ టు ఆల్ బడ్డి టోర్నమెంట్ పోటీలను ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతల్లో ఉన్న యువత చదువుతూ పాటు క్రీడా రంగంలో ఆసక్తి చూపుతూ భవిష్యత్‌లో మరెన్నో ఉన్నతస్థాయి క్రీడారంగంలో విజయం సాధించాలని కోరారు. క్రీడారంగంలో పాల్గొనే యువత గెలుపోటములను సమానంగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా నాయకలు పరశురాముడు, మండల నాయకులు సుదర్శన్, జగదీష్, చిన్న దరెప్ప, రమేష్, కృష్ణ, రాజు, కె. ఆంజనేయులు, కెటిదొడ్డి మండల నాయకులు అంజి, దస్తగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## రక్తదానం మరొకరికి ప్రాణదానం:ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి

**పాన్‌గల్,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** రక్తదానం చేసిన ప్రతి ఒక్కరూ మరొకరికి ప్రాణదాతగా అవుతారని ఎంపీపీ మామిళ్లపల్లి శ్రీధర్ రెడ్డి అన్నారు. బుధవారంమండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రైతు వేదికలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎంపీపీ యువత రక్తదానం చేయడం వలన ఎలాంటి ఇబ్బందులు కలగవని మరింత ఆరోగ్యంగా ఉండడంతో పాటు ఆపదలో ఉన్న వారిని ఆదుకున్న దాతలు అవుతున్నారని అన్నారు. ముఖ్యంగా మండల పరిషత్ లో కార్యదర్శులుగా పని చేసునతన్న వారు అధికంగా రక్తదానం చేయడం పట్ల వారిని అభినందించారు. ఈ కార్యనరకమంలో తహసిల్దార్ యేసయ్య, ఎంపీడీఓ నాగేశ్వర్ రెడ్డి, చిక్కెపల్లి సర్పంచ్ బాలస్వామి తో పాటు టీఆర్ఎస్ నాయకులు దశరథం నాయుడు, ధనుంజయ్ రెడ్డి, ఉపేందర్ నాయుడు తో పాటు రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది ఉన్నారు.




## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం..

**ఖిల్లాఘణపురం,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గట్టుకాడిపల్లి ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ దేవేందర్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులే ఉపాధ్యాయులుగా ఒకరోజు వ్యవహరించడం హర్షనీయమన్నారు. చిన్నారీ విద్యార్థులు పాఠ్యాంశాల బోధన చక్కగా నిర్వహించాలన్నారు. విద్యాశాఖలో ఉండే ఉన్నతాధికారుల పాత్రలను చిన్నారులు చక్కగా పోషించారన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన చేయాలని ,రాబోయే రోజుల్లో విద్యార్థులు ఉన్నతంగా రాణించాలన్నారు.విద్యాశాఖ కార్యదర్శి అలివేల, విద్యాశాఖ డైరెక్టర్ శ్రావణి, కలెక్టర్ వశీకర్, డీఈఓ హరిప్రసాద్, ఎంఈఓ వైష్ణవి,హెచ్‌ఎం వైశాలి,సర్పంచ్ భవ్య శ్రీలు వ్యవహరించారని పాఠశాల హెచ్‌ఎం రంగస్వామి తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవేందర్, ఉపసర్పంచ్ గంగపురి, ఎంఈఓ ఉషారాణి, పాఠశాల ఎస్ఎంసీ చైర్మెన్ ఆంజనేయులు, హెచ్‌ఎం రంగస్వామి, ఉపాధ్యాయులు మాధవి, పాల్గొన్నారు.



# జాతీయ ఉద్యాన పంటల మేళా 2023కు బయలుదేరిన రైతులు..

**వనపర్తి టౌన్,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ రీసెర్చ్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హార్టికల్చర్ రీసెర్చ్ ఆధ్వర్యంలో బెంగుళూరులో ఈనెల 22 నుండి 25వ తేదీ వరకు జరుగుతున్న జాతీయ ఉద్యాన పంటల మేళా -2023 సందర్భన నిమిత్తం ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ వనపర్తి జిల్లా తరుపున 25మంది రైతులు విజ్ఞాన యాత్రకు వెళ్లడం జరిగింది. అందులో భాగంగా బుధవారం అక్కడ ఏర్పాటు చేసి వివిధ స్టాళ్లను సందర్శించడం జరిగింది. కేవలం మన దేశంలో లభించే మొక్కల రకాలే కాకుండా వివిధ దేశా నుండి సేకరించిన మొక్కల రకాలను ఉద్యాన స్టాళ్లలో పరిశీలించడం జరిగింది. పండ్ల మొక్కల్లో విడుదల చేయబడిన అధిక దిగుబడి నిచ్చే హైబ్రిడ్ రకాలే కాకుండా వివిద దేశాల నుండి సేకరించిన మొక్కల రకాలను ఉద్యాన స్టాళ్లల్లో పరిశీలించడం జరిగింది. పండ్ల మొక్కల్లో విడుదల చేయబడిన అధిక దిగుబడినిచ్చే హైబ్రిడ్ రకాలను పరిశీలించి వాతావరణ అనుకూలత, వ్యాధి నిరోధకత వంటి అంశాలను అక్కడి శాస్త్రవేత్తలతొ చర్చించి తగు సాంకేతిక పరమైన సలహాలు సూచనలు పొందండం జరిగింది. ప్రోట్రేలలో నారు పెంపకం అంటు విధానంలో కూరగాయల సాగు, షెడ్ నెట్ల రకాలు వివిధ పంటల్లో వాటిని ఉపయోగించే విధానం, కొమ్మ కత్తిరింపుల ద్వారా డ్రాగన్ ఫ్రూట్ పెంపకం పండ్ల మొక్కల్లో అంటు పద్దతుల,. వివిధ రంగుల అరుదైన రకాల పూలమొక్కలు, సుగంధ ద్రవ్యాలు. తైలాలు, ఔషధ మొక్కలు, పండ్ల నుండి జామ్, జెల్లీలు ఉత్పతినత చేయి విదానాలు ఉద్యాన పంటల్లో ఉపయోగించే యంత్రాలు, పని ముట్లు వాటి వాడుక విధానాలను తెలుసుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం తరుపున ఉద్యాన శాఖ ఏర్పాటు చేసిన స్టాల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచి చూపరుల దృష్టిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో రైతులతో పాటు ఉద్యానశాఖ అధికారులు ఎస్.సురేష్, ఆర్.కృష్ణయ్య పాల్గొని రైతులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది.



రైతు విజ్ఞాన యాత్రకు బయలుదేరిన వనపర్తి జిల్లా రైతులు



ఉద్యాన పంటల సాగు విధానం తెలుసుకుంటున్న రైతులు

## 12వ రోజు హాత్ సే హాత్ జోడో కార్యక్రమం..

**మల్దకల్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** రాహుల్‌గాంధి ఆదేశాల మేరకు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర గద్వాల నియోజకవర్గంలో జిల్లా అధ్యక్షుడు పటేల్ ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో 12వ రోజు మల్దకల్ మండలంలో నీతంపల్లి అడివిరాల చెరువు రంగంపేటలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పటేల్ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర ముఖ్య ఉద్దేశం నఫ్రత్ చోడో భారత్ జోడో అనే రాహుల్ గాంధి నినాదం అర్థం ఏంటంటే విద్వేషం వదలండి దేశాన్ని ఒకటి చేయండి అంటే బిజెపి ప్రభుత్వం ఈ దేశాన్ని విచ్చిన్నం చేయాలనే కుట్ర చేస్తున్నారని అందుకోసమే కులాల మధ్య మతాల మధ్య విభజించి పాలించాలనే ఆలోచనతో ఉందన్నారు. అందుకోసం మేము ఈ విద్వేషం వదిలేసి మనుషులంతా ఒకటే మానవజాతి మొత్తం ఒకటే, మానవత్వం గొప్పది దానిమీద అందరు కలిసిమెలిసి ఉండాలనే ఉద్దేశంతో చేస్తున్న హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర లక్ష్యం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను మీ దగ్గరికి తీసుకువచ్చి వివరించాలనే ఉద్దేశంతోనే ప్రతి గ్రామానికి ప్రతి గడపకి రావడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నారాయణరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ చీఫ్ ఆర్గనైజర్, జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్, గద్వాల మండల కాంగ్రెస్ అధ్యక్షులు రఘునాయుడు, మల్దకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటేష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజేంద్ర, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు వెంకటేష్, జిల్లా మైనార్టీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిగాయత్, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ అలెగ్జాండర్, కృష్ణ, వెంకటేష్ నాయక్, మోష, హాజి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు

## మిషన్‌భగీరథ పైప్‌లైన్ లీకేజీ.. వృథాగా రోడ్డుపై పారుతున్న తాగునీరు..

**ఖిల్లాఘణపురం,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** మండల పరిధిలోని రోడ్డు మీద తాండాలో మిషన్‌భగీరథ పైప్‌లైన్ లీకేజీ కావడంతో బుధవారం రోడ్డుపై తాగునీరు వృదాగా పారడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు రోజులుగా త్రాగునీరు వృదాగా పారుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడని అన్నారు. పైప్‌లైన్ లీకేజ్ వలన నల్ల ద్వారా మురికినీరు సరఫరా అవుతుందని అన్నారు. కలుషిత నీటిని తాగడం వల్ల గ్రామాల్లోని ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. గ్రామంలో ఈ నీటిని త్రాగడం వల్ల ఆరోగ్య సమస్యలు అధికమయ్యే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పైప్‌లైన్ లీకేజీ ద్వారా తిర్మలయపల్లి, కమలొద్దీన్‌పూర్ గ్రామాల్లో కలుషిత నీటిని తాగే పరిస్థితి ఉందని గ్రామస్తులు వాపోయారు. ఎండకాలం త్రాగునీరు నీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతుంటే అధికారులు మాత్రం స్పందించడం లేదని అన్నారు. అక్కడక్కడ మిషన్ భగీరథ పైప్‌లైన్ వేసి ఆ పైప్ లను మొత్తం పూడ్చకుండనే బిల్లులు చేసుకోని పనులు పూర్తి కాకుండా ప్రజా ధనాన్ని గుత్తేదారులు వృదా చేస్తున్నారని అన్నారు. అధికారులు ఇప్పటికైనా జాగ్రత్తలు పాటించి తాగునీటి సరఫరాలలో అంతరాయం లేకుండా చూడాలని లీకేజీలు కాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని బీఎస్పీ నాయకులు రమేష్ తెలిపారు. ఈ విషయంపై ఆర్‌డబ్ల్యూఎస్ఏఈ రవీందర్ ను వివరణ త్వరగా పైప్‌లైన్ లీకేజీ విషయం తెలిసిన వెంటనే నీటి సరఫరాను బంద్ చేశామని అన్నారు. బుధవారం రాత్రి వరకు పైప్‌లైన్ లీకేజీకి మరమ్మత్తులు చేపడతామని అన్నారు.



మిషన్‌భగీరథ పైప్‌లైన్ వాగును తలపిస్తున్న దృశ్యం

## మిరప పంటను పరిశీలించిన ఉద్యానశాఖ శాస్త్రవేత్త



మిరప పంటను పరిశీలిస్తున్న దృశ్యం

**మల్దకల్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** మల్దకల్ మండలం, మేకలసోంపల్లి గ్రామంలోని రైతుల ఫిర్యాదు మేరకు మిరప పంటలను అగ్రికల్చర్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ రాజేంద్రనగర్, ఉద్యానశాఖ శాస్త్రవేత్త డా. సురేష్ (పథలొజిస్ట్) మిరప రకాల అయిన రెడ్పట్టి 2226, 2043 మిరప పంటలను పరిశీలించారు. రైతుల నుండి పంట పెట్టుబడి (ఎరువులు, పురుగు మందులు) వివరాల గురించి తెలుసుకోవడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ ఉద్యానశాఖ అధికారి ఎ. శ్రీనివాసచారి, వ్యవసాయ అధికారి కె. రాజశేఖర్, సింజెంట్ కంపెనీ ఎంప్లాయ్ బి. రామాంజనేయులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి సహకారంతో పర్వతాపూర్‌లో హైమాక్స్ లైట్ల వెలుగులు

**సర్పంచ్ జనుంపల్లి లక్ష్మమ్మ**



గ్రామంలో హైమాక్స్ లైట్లు ప్రారంభిస్తున్న సర్పంచ్ లక్ష్మమ్మ

**తెల్కపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి నిధులతో బుధవారం మండల పరిధిలోని పర్వతపురం గ్రామంలో మూడు హైమాక్స్ లైట్లు ప్రారంభించినట్లు గ్రామ సర్పంచ్ జనుంపల్లి లక్ష్మమ్మ తెలిపారు. ఈసందర్భంగా గ్రామ అభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఈశ్వరమ్మ, వార్డు సభ్యులు రాములు, గ్రామ నాయకులు లింగస్వామ, పర్వతాలు, సైదులు గౌడ్, రేణయ్య, శివ, జంగయ్య పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన గంజిపేట మైనార్టీ నాయకులు



ఎమ్మెల్యేకు వినతి పత్రం సమర్పిస్తున్న మైనార్టీ నాయకులు

**గద్వాల ప్రతినిధి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గంజిపేట మైనార్టీ నాయకులు స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. గద్వాల పట్టణంలో గంజిపేటలో మైనార్టీ సోదరులు అధిక సంఖ్యలో నివసిస్తున్నారు. వీరిలో దాదాపుగా 90 శాతం నిరుపేద మైనార్టీ సోదరులు ఉన్నారు. వీరు వివాహ శుభకార్యాలు జరుపుకోవడానికి మైనార్టీ కమ్యూనిటీ హాల్ (ఫంక్షన్ హాల్) నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేను కోరారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలోనే నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, గంజిపేట మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇప్పటూర్‌లో ఉచిత హెల్త్ క్యాంప్



మెడికల్ క్యాంప్‌లో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

**నవాబుపేట, ఫిబ్రవరి22, ప్రభాతవార్త :** మండలంలోని ఇప్పటూర్ గ్రామంలో సోలార్ ప్లాంట్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో ఆస్ర సామాజిక లోక్ కల్యాణ్ సమితి ఆధ్వర్యంలో ఒక రోజు ఉచిత మెడికల్ హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా బీపీ, షుగర్ ఇతర రక్త పరీక్షలు నిర్వహించారు. 225 మందికి పిల్లలు, పెద్దలు, వృద్ధులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సోను మన్సారే, స్టేక్ హోల్డర్, సుమంత్ కుమార్ మబ్బుస్, ఆస్రా వెల్ఫేర్ సభ్యులు దీప్తి, సర్పంచ్ అబ్దుల్లా, ఉపసర్పంచ్ రవికిరణ్, నవంత్, ఎంపీటీసీ లక్ష్మీబాయి పాల్గొన్నారు.

## ఆలయాభివృద్ధికి రూ.10116 విరాళం అందజేత...

**ఊర్కొండ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:**ఊర్కొండ మండలం బొమ్మరాజుపల్లి గ్రామంలో చెన్నయ్య గుట్ట మీద కొలువైన శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి పురాతన దేవాలయాభివృద్ధికి గ్రామ సర్పంచ్ బోయ లక్ష్మమ్మ అంజయ్య ఆధ్వర్యంలో గ్రామస్తులు ముందుకొచ్చారు. ఉగాది పర్వదినాలను పురస్కరించుకొని నిర్వహించే బ్రహ్మోత్సవాలకై ఆలయ అభివృద్ధి కార్యక్రమానికి నడుం బిగించారు. ఆలయాభివృద్ధికి గ్రామానికి చెందిన ఉప్పు వెంకట్ రూ.10116లు విరాళాన్ని దేవాలయ కమిటీసభ్యులు మండల వెంకటేష్‌కు అందించారు. ఆలయాభివృద్ధికి దాతలు ముందుకు రావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గ్రామస్తులు తాడెం చెన్నయ్య, దోజర్ కృష్ణయ్య తదితరులు ఉన్నారు.



## ప్రమాద బాధితుడికి ఆర్థిక సహాయం అందజేసిన గోలి శ్రీనివాస్‌రెడ్డి

**వెల్దండ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:**వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన బెల్లె హరీష్ గత మూడు రోజుల క్రితం ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురి కావడంతో మండల కేంద్రంలోని యెన్నమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు గోళి శ్రీనివాస్‌రెడ్డి ప్రమాద బాధితుడు హరీష్‌ను పరామర్శించి సర్పంచ్ గోరటి శ్రీనివాస్‌తో కలిసి బుధవారం రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. హరీష్‌కు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ అంజినాయక్, సురమళ్ల సుభాష్, చంద్రశేఖర్‌రెడ్డి, రాజశేఖర్, శివకుమార్ తదితరులు ఉన్నారు.



## సీసీ రోడ్డు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం

**వెల్దండ,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:**వెల్దండ మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ గ్రామ సర్పంచ్ అంజినాయక్ హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా అంజినాయక్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికై, అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి అభివృద్ధికి సహకరించాలన్నారు. స్పందించిన ఎమ్మెల్యే గ్రామాభివృద్ధికి నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఈశ్వరయ్య, తారాసింగ్, శ్రీనునాయక్‌తో పాటు తదితరులు ఉన్నారు.



## వనపర్తి చిన్నారి అంతర్జాతీయ అమెజాన్ ఆన్‌లైన్ సైట్లో ప్రమోట్..



**వనపర్తి టౌన్,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణ కేంద్రంలోని పాతకోట ప్రాంతానికి చెందిన తైలం అరుణ్‌కుమార్ ప్రజాజ్యోతి దినపత్రికలో స్థానిక జిల్లా రిపోర్టర్‌గా పని చేస్తున్నారు.ఆయనకు ఇద్దరు అమ్మాయిలు, మొదటి అమ్మాయి హన్విక (5) ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ఈ కామర్స్ ఫోటో షూట్ లో హన్విక ప్రమోట్ అయింది. వనపర్తి జిల్లా కేంద్రంలోని పాతకోట ప్రాంతానికి చెందిన హన్విక ప్రమోట్ కావడం అలాగే ప్రముఖ అంతర్జాతీయ అమెజాన్ సైట్ లో కనిపించడం హర్షించదగ్గ విషయమని పలువురు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## యువతి మిస్సింగ్ పై కేసు నమోదు..



**వనపర్తి క్రైమ్,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** పెబ్బేరు మండల పరిధిలోని కంచిరావుపల్లి గ్రామానికి చెందిన గంధం శిరీష(21)మిస్సింగ్ అయినట్లు ఆమె తండ్రి గంధం నాగన్న పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇంటర్ చదివిన శిరీష ఈనెల 20నుండి ఇంట్లో నుంచి ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయిందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఇదే గ్రామానికి చెందిన భానుప్రకాష్ అనే యువకుడిపై అనుమానం ఉన్నట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి తెలిపారు.

## విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో లంచ్ హవర్ ధర్నా..

**వనపర్తి ప్రతినిధి,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్ 82 ఆధ్వర్యంలో ఉద్యోగులు బుధవారం లంచ్ హవర్ ధర్నా ను చేపట్టారు. తెలంగాణలోని అన్ని జిల్లాల్లో 22వ తేదీన మధ్యాహ్నం 12గంటల నుండి 2గంటల వరకు అన్ని సర్కిల్ కార్యాలయాల ముందు పీఆర్‌సీ పెంచడంతో పాటు మరో 29 న్యాయమైన డిమాండ్ లను పరిష్కరించాలని ఎస్ఈ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు బి.శరత్ కుమార్, సర్కిల్ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, కార్యదర్శి చంద్రశేఖర్, వనపర్తి డివిజన్ అధ్యక్షులు రాజాగౌడ్, కార్యదర్శి ఆంజనేయులు గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ డి.నాగరాజు, వనపర్తి డివిజన్ ట్రాన్స్కో అధ్యక్షులు శ్రీనివాసాచారి, కార్యదర్శి మల్లికార్జున్ ఉన్నారు.



## కాంగ్రెస్‌తోనే సంక్షేమ పాలన సాధ్యం..!

**మొదటి పేజీ తరువాయి భాగం...**

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ నియోజకవర్గానికి ఎన్నో రకాల అభివృద్ధి సంక్షేమ ఫలాలు తీసుకువచ్చామని అన్నారు. గ్రామాభివృద్ధికి గతంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మంత్రిగా పని చేస్తున్నప్పుడు దళితవాడలో ఇల్లులేని నిరుపేద కుటుంబాలను చూసి ఇలా జీవన విధానం చాలా బాధాకరంగా ఉందని అన్నారు. మనకు మెరుగైన జీవన విధానం, అన్ని వసతులు కలగాలంటే కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని రెండుసార్లు మోసపోయాం, ఇంకా మనం మోసపోవద్దని ప్రజలకు విన్నవించారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ కేవలం ఒక ఇంటికి పరిమితమైన విషయాన్ని మీరందరు గుర్తు తెచ్చుకోవాలని అన్నారు. రాహుల్‌గాంధి భారత్ జోడో యాత్ర ద్వారా వారిచ్చిన స్ఫూర్తితో రాష్ట్ర అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి నేతృత్వంలో పాదయాత్ర కొనసాగుతున్న తరుణంలో వారిని ఆదర్శంగా తీసుకుని గడప గడపకు తిరుగుతూ ప్రజలను చైతన్యవంతం చేయడమే లక్ష్యంగా పెట్టుకుని కార్యక్రమాన్ని చేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ, పెరిగిన ధరలను మొదలగు నిత్యావసర సరుకులను తగ్గించి సంక్షేమ పరిపాలన చేసుకునే విధంగా రేపు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే చక్కటి పరిపాలన అందిస్తుంది. కాబట్టి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాగం శశిధర్‌రెడ్డి, మాజీ జడ్పీటిసి నారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దళితులకు సీఎం కేసీఆర్ పెద్దపీట..

**బీఆర్ఎస్ లోకి ఎమ్మార్పీఎస్ నాయకుల చేరిక.. రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.**

**ఖిల్లాఘణపురం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల పరిధిలోని ఎమ్మార్పీఎస్ నాయకులకు బుధవారం గులాబీ కండువాలు కప్పి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ దళితులకు పెద్దపీట వేశారని గుర్తు చేశారు. దళితబంధు పథకంతో దళిత కుటుంబాల్లో వెలుగులు నిండుతున్నాయని అన్నారు.



విడతలవారీగా అర్హులైన ప్రతి దళితునికి దళిత బంధు అందుతుందని అన్నారు. ఎస్సీ కమ్యూనిటీ ప్రాంతాల అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకారం అందిస్తామని అన్నారు. తెలంగాణలోని ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ దళితబంధు పథకాన్ని తెలంగాన రాష్ట్రంలో ప్రవేశపెట్టారని అన్నారు. దళితవాడల్లో సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేసి అన్ని రకాలుగా అభివృద్ధి చెందడానికి కృషి చేస్తున్నామని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు శక్తివంచనా లేకుండా కృషి చేయాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందడానికి సీఎం కేసీఆర్, మంత్రి నిరంజన్ రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ నాయకులు యాదగిరి, వెంకటేష్, చెన్నయ్య, యాదయ్య తో పాటు సుమారు 50మంది గులాబీ కండువాలు కప్పుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరికలు జరిగాయని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షులు రాళ్ల కృష్ణయ్య, జడ్పీటీసీ సామ్యా నాయక్, సర్పంచ్ వెంకటరమణ, వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ రమేష్ గౌడ్, ఎంపీటీసీ ఆశాజ్యోతి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు జాత్రు నాయక్, వెంకటేష్, రామ్‌చంద్రయ్య, ఆంజనేయులు గౌడ్, మల్లేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు యాదగిరి, చెన్నయ్య, వెంకటేష్ యాదయ్య, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హామీలు అమలుపర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం...

**-డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**

**వంగూరు, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నేరవేర్చడంలో పూర్తిగా విఫలమై ప్రజా సమస్యలను విస్మరిస్తూ మాయమాటలు చెప్పి పబ్బం గడుపుతుందే తప్ప తొమిదేళ్ల పాలనలో ఒరగబెట్టిందేమి లేదని డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. బుధవారం వంగూరు మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ఇంటింటికి తిరిగి



రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో ముఖ్య ఉద్దేశ్యాన్ని, వరంగల్ డిక్లరేషన్‌ను ప్రజలకు వివరించారు. బంగారు తెలంగాణాను సాధిస్తామని అప్పుల రాష్ట్రంగా మారుస్తూ డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం, దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామని సూచించిన హామీలు నీటి మూటలుగానే మిగులుతున్నాయని ఆయన పేర్కొన్నారు. రానున్న కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అవినీతి, అక్రమాలను బయట పెట్టి ప్రజల మధ్య దోషులుగా నిలబెడుతామని ఆయన హెచ్చరించారు. మరోసారి బీఆర్ఎస్ పార్టీ మాటలు నమ్మి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. రానున్న రోజుల్లో అచ్చంపేటలో, రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజు, శ్రీను, నాగరాజు తదితరులు ఉన్నారు.

## కబడ్డి టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**మల్దకల్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** శ్రీశ్రీశ్రీ భీమేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్ర కబడ్డి టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ప్రారంభించారు. కబడ్డి క్రీడాకారులను పరి చయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. గ్రామీణ ప్రాంతాల్లో కబడ్డి క్రీడాకారులు నేర్చుకోవడానికి ఆసక్తి చూపుతున్నారు. ప్రస్తుతం కబడ్డి, క్రికెట్, వాలీబాల్ అనేకరకాల క్రీడల పైన యువత ఆసక్తి చూపిస్తున్నారన్నారు. యువత చదువుతోపాటు క్రీడా రంగంలో కూడా నైపుణ్యతలు కలిగి ఉండాలని క్రీడల వల్ల



మనకు శారీరక, మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు పెద్దపీట వేయడం జరిగిందని, విద్య తో పాటు క్రీడా రంగాల్లో కూడా నైపుణ్యత కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వినియోగ దారుల ఫోరం ఛైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్‌గౌడ్, వ్యవసాయ మార్కెట్‌యార్డుఛైర్మన్ శ్రీధర్‌గౌడ్,ఎంపిపిలు రాజారెడ్డి, విజయ్, జడ్పీటిసి ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మన్న, బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, అజయ్, వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

## మహిళా రక్షణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి: ఎస్సై

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** విద్యార్థినులు మహిళా రక్షణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అని టి హ్యూమన్ ట్రాఫిక్ యూనిట్ ఉమెన్ ఎస్సై శైలజ తెలిపారు. భూత్పూర్ మండలం అమిస్తాపూర్ పరిధిలోని మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బీసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో బుధవారం విద్యార్థినులకు అవగాహన కల్పించారు. విద్యార్థినుల అక్రమ



రవాణా, పోక్సో యాక్ట్ 2012, బాల్య వివాహాలు, ఆర్గనైజింగ్ బెగ్గింగ్,కిడ్నాప్, మైనర్ అమ్మాయిలు ప్రేమ ఆకర్షణ అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఇలాంటి విషయాలపై కనీస అవగాహన లేకుంటే తమ జీవితాలు ఏవిధంగా నాశనం అవుతున్నాయో వివరించారు. ఏదైనా సహాయం కావాలంటే డయల్ 100, సైబర్ క్రైం 1930, చైల్డ్ లైన్ 1098 ను సంప్రదించాలని సూచించారు. అనంతరం రక్షణ చట్టాలపై విద్యార్థులతో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో భూత్పూర్ సిబ్బంది పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి..

**విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్‌పి రక్షిత కె.మూర్తి**

**వనపర్తి క్రైమ్,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో విలేకరులతో ఆమె మాట్లాడుతూ మాదకద్రవ్యాలను అక్రమంగా రవాణా చేసి యువత చెడు దారిన పట్టకుండా జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ టీంలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. మైనర్ లు అయిన విద్యార్థులకు తల్లిదండ్రులు మోటర్ సైకిళ్లు ఇచ్చిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా మొత్తం అన్ని ప్రధాన పట్టణాల్లో సీసీ కెమరాలను ఇప్పటికే ఏర్పాటు చేయడం జరిగిందని, సీసీ కెమరాల పర్యవేక్షణలో నేరాలను అదుపులో ఉంచుతామని అసాంఘీక శక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. జిల్లాలో మహిళలు, మైనర్ బాలికలపై లైంగిక వేదింపులకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని ఆమె హెచ్చరించారు. విద్యా సంస్థలు, కళాశాలల దగ్గర ఈవ్‌టీజింగ్ ను అరికట్టేందుకు మఫ్టీలో పోలీసులను ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ పేర్కొన్నారు. అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారిపై జిల్లా లోని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని ఎస్పీ పేర్కొన్నారు.

# అర్హుడైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు..

**ఏకకాలంలో ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ**

**అలంపూర్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** కాంగ్రెస్‌ను గెలిపిద్దాం రైతు రాజ్యాన్ని స్థాపిద్దాం 17వ రోజు ఉండవెల్లి మండలంలో కొనసాగుతున్న హాత్ సే హాత్ జోడో యాత్ర భావి భారత ప్రధాని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధి ఆదేశాల మేరకు ఏఐసిసిసి కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే ఎస్‌ఎ సంపత్‌కుమార్ కార్యకర్తల సమక్షంలో జోడో యాత్రను ఉండవెల్లి మండలం బసాపురం, భైరాపురం గ్రామాల ప్రజలతో మమేకమై చేయి కలుపుతూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ప్రజలందరితో మమేకమై కాంగ్రెస్ వాదాన్ని వినిపిస్తూ యాత్రను సాగిస్తున్నారు. 9 ఏళ్ల దొరల పాలనలో ఏ ఒక్కరికి ఇల్లు రాలేదని, కరెంటు బిల్లులు మొత్తం మోదుతుందని, సిలిండర్ ధర ఆకాశాన్నంటిందని, నిత్యావసర సరుకులు అందడం లేదని, పంట గిట్టుబాటు ధర రాలేదని ప్రజలు తమ గోడును సంపత్‌కుమార్‌తో వెళ్లబుచ్చుకుంటున్నారు. ఈసందర్భంగా సంపత్‌కుమార్



హాత్ సే హాత్ జోడో యాత్రలో మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్

మాట్లాడుతూ కన్యాకుమారుని నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసిన రాహుల్‌గాంధి యాత్రకు దేశంలో విప్లవాత్మకమైన మార్పు వచ్చింది. అవినీతి కుటుంబ పాలన అంతమొందించే సమయం ఆసన్నమైంది, కాంగ్రెస్ రాజ్యం రాబోతుంది. రైతు కష్టాలు తీరబోతున్నాయి. నిరంకుశ పాలనతో నిర్వీరపోయిన తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పాలన కోసం ఎదురుచూస్తున్నారు. అలంపూర్ పాలన అవినీతి కమిషన్లతో రాజ్యమేలుతుందని, అక్రమ ఇసుక, మద్యం దందాలతో అధికార పార్టీ నాయకులు అక్రమ ఆస్తులు కూడబెట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలంపూర్‌లోని అన్నిమండలాలలో ప్రతి గ్రామాన్ని దర్శించి ప్రజలు పడుతున్న సమస్యలను ఇబ్బందులను తెలుసుకుని పరిష్కార దిశగా అడుగులు వేస్తూ ప్రజల ఆదరాభిమానాలతో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి ప్రజల ఆశయాలను సుసాధ్యం చేస్తామని హామీ ఇస్తూ యాత్రను విజయవంతం చేస్తామన్నారు. ఈ యాత్రతో టిఆర్ఎస్ అవినీతి పాలన అంతమై సోనియమ్మ రాజ్యం అధికారంలోకి వస్తుందని ప్రజలకు భరోసా నింపుతూ యాత్రలో అడుగు ముందుకు వేస్తున్నామన్నారు. ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు టిఆర్ఎస్ పాలనతో విసుగుచెంది యాత్రకు బ్రహ్మరథం పడుతున్నారంటే ఇందిరమ్మ రాజ్యం, రైతురాజ్యం రావాలనుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో సంపత్‌కుమార్ వెంట అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కృష్ణ బ్రిడ్జి రిపేర్.. వాహనాలకు అనుమతి లేదు..

**బందోబస్తుని పరిశీలించిన డీఎస్పీ సత్యనారాయణ, సిఐ సీతయ్య**

**మక్తల్,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** మక్తల్ నియోజకవర్గంలోని సరిహద్దు కృష్ణ రిపేర్ కారణంగా బుధవారం ఉదయం నుండి వాహనాల రాకపోకలు నిషేధించారు. నారాయణపేట డీఎస్పీ సత్యనారాయణ, మక్తల్ సిఐ సీతయ్య, కృష్ణ ఎస్సై భాస్కర్ వంతెనపై పనులను నిషేధించిన ప్రాంతాన్ని పరిశీలించారు. రాయచూరు వెళ్లాల్సిన ప్రయాణికులు వస్తువులను, చిన్నపిల్లలను నెత్తిన పెట్టుకుని 2 కి.మీ. ఎండలో నడక ప్రయాణంతో తీవ్ర ఇబ్బంది పడ్డారు. ఈ నిషేధం రెండు కిలోమీటర్ల మేర డిస్టెన్స్ ఉన్న సరిహద్దు తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల మధ్య వందలాది వాహనాలు, వేలాది మంది ప్రయాణీకులు రాకపోకలు కొనసాగిస్తుంటారు. విద్య, వైద్యం, ఉపాధి, వ్యాపారం రాత్రి, పగలు తేడా లేకుండా ఎప్పుడూ రద్దీతో కృష్ణ వంతెనపై వాహనాల రాకపోకలు కొనసాగుతుండేవి. బుధవారం ఉదయం నుండి శనివారం 25వ



బందోబస్తు పర్యవేక్షిస్తున్న దృశ్యం

తేదీ వరకు వాహనాల రాకపోకలను నిషేధం కొనసాగించాలని రాయచూర్ కలెక్టర్, ఎస్పీ నారాయణపేట కలెక్టర్, ఎస్పీ సంయుక్తంగా నిషేధం కొనసాగించాలని ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో హైదరాబాద్ నుండి అటు కర్ణాటక యాదగిరి నుండి రాయచూర్‌కు వెళ్లే వాహనాలు కృష్ణ మండలం సరిహద్దులో ఉన్న టైరోడ్డు వరకు వచ్చి అక్కడ నుండి వెనుతిరుగుతున్నాయి. కృష్ణ బ్రిడ్జిపై అతి బరువైన ట్రాన్స్‌పోర్టు, బూడిద లారీలు తిరగడం వల్ల వంతెనపై గుంతలు పడడంతో రాకపోకలకు ఇబ్బంది కలిగేదని రోజు వంతెనపై ట్రాఫిక్ జామ్ అయ్యేదని, గుర్తించిన అధికారులు వంతెన రిపేరు చేయడానికి వాహనాల నిషేధం కొనసాగించాల్సిన అవసరం వచ్చిందని కొద్ది రోజులు వాహనదార్లు, ప్రయాణీకులు ఇబ్బందులు భరించాలని నారాయణపేట డీఎస్పీ సత్యనారాయణ, సీఐ సీతయ్య అన్నారు.

**ఐదు కోట్లతో కృష్ణ బ్రిడ్జి మరమ్మతుల పనులు:రాయచూరు జిల్లా డబ్ల్యు ఈఈ దేవేంద్రప్ప**

వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉన్న కృష్ణ వంతెన రిపేరుకు గాను కర్ణాటక ప్రభుత్వం ఐదుకోట్ల రూపాయలతో మరమ్మతుల పనులు చేపట్టిందని కృష్ణానది వంతెన పర్యవేక్షకుడు రాయచూర్ జిల్లా డబ్ల్యు ఈఈ దేవేంద్రప్ప అన్నారు. 2012 సంవత్సరంలో కృష్ణ వంతెనగాను మంజూరు చేసిన నిధుల్లో ఐదు కోట్ల మిగులు ఉండేదని, మార్చి నెలాఖరులోపు ఖర్చులు చూపాల్సి ఉన్నందున ఆ నిధులతో ప్రస్తుతం బ్రిడ్జి మరమ్మతుల పనులను చేపడతున్నామన్నారు. ఐదారు రోజులలో మరమ్మతులు పూర్తిచేసి వాహనాల రాకపోకలకు కొనసాగిస్తామని ఆయన తెలిపారు.

# గ్రామాలలో కొరవడిన పారిశుద్ధ్యం..పట్టించుకోని పాలకులు, అధికారులు

**ఇచ్చిన హామీలను మరిచిన పాలకులకు తగిన బుద్ధి చెప్పాలి : నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్**

**కెటిదొడ్డి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పాగుంట గ్రామంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాత్రి బసచేసి ఉదయాన్నే పాగుంట, ముసల్దొడ్డి గ్రామాలలో తిరుగుతూ పలు సమస్యలు తెలుసుకుంటూ ముందుకు సాగిన నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్ ప్రజల పలు సమస్యల పట్ల అసహనం వ్యక్తం చేశారు. గ్రామంలో మురుగు కాల్వల నిర్వహణ సరిగా లేకపోవడం వల్ల ఎక్కడికక్కడ ఇళ్లముందు మురుగునీరు ఆగి దుర్గందంతో, దోమలతో రోగాల బారిన పడుతున్నారని, అలాగే ఎస్సీ కాలనీలో ఒక వీధిలో కరెంటు లైన్ లేదని, పాగుంట క్యాంపులో సుమారు 50 ఇళ్లకు పైగా త్రాగునీరు అందడం లేదని, గ్రామంలో ప్రజల మధ్య గొడవలు సృష్టిస్తూ పోలీస్ స్టేషన్ల చుట్టు తిప్పుతూ భయాందోళనలకు గురి చేస్తున్నారని గతంలో గ్రామానికి ఇచ్చినటువంటి హామీలు నెరవేరనచడం



మురుగు కాల్వలను పరిశీలిస్తున్న దృశ్యం

లేదని ప్రజలు గొంగళ్ల రంజిత్‌కమార్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లవన్న, కెటిదొడ్డి మండల నాయకులు అంజి, భీమన్‌గౌడ్, నడిగడ్డ హక్కుల పోరాట సమితి గ్రామ కమిటి నాయకులు సామెల్, స్వామి, వెంకటేష్, దేవేందర్, రాము తదితరులతో పాటు మండల ఉపాధ్యక్షుడు ప్రేమ్‌రాజ్, నాయకులు రంగస్వామి, ఆలూరు వెంకట్‌రాములు, ధరూర్ మండలాధ్యక్షుడు నెట్టెంపాడు గోవింద్, మునెప్ప, రాము, మీసాల కిష్టన్న, దొడ్డన్న, సుదర్శన్, అంజి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంలో మోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపడమే సీపీఎం లక్ష్యం..

**వీపనగండ్ల,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కామ్రేడ్ నరసింహ 32వ వర్ధంతి సందర్భంగా ముఖ్య అతిథిగా సీపీఎం పార్టీ కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరై మాట్లాడుతూ సామాజిక వర్గం నుండి బడుగు బలహీన వర్గాల ఆశయం కోసం నిరంతరం అలుపెరగని నేత నరసింహ అని ఆయన అన్నారు. ఆనాటి కరువుకాలంలోనే గ్రామాలలో అంబలి కేంద్రాలు ఏర్పాటు చేసి పేద ప్రజలు ఆకలి తీర్చిన కామ్రేడ్ నరసింహ అని తమ్మినేని వీరభద్రం అన్నారు. ఉద్యమాలే కాకుండా పండుగ సందర్భంగా నిర్వహించే క్రీడా పోటీల్లో కూడా ముందంజలో ఉండేవాడని ప్రజల ఆదరణ చూసి ఓరువలేని నక్సలైట్లు 1991 ఫిబ్రవరి 22నాడు అతి కిరాతరంగా అతని పై బాంబులు వేసి దాడి చేసి చంపడం చాలా దారుణమన్నారు. కేంద్రంలో బీజేపీ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం ఎర్రజెండా పోరాటం చేస్తుందని అన్నారు. సింగోటం నుండి గోపల్‌దిన్నె రిజర్వాయర్ చేస్తున్నటువంటి పనుల వలన



సమావేశంలో మాట్లాడుతున్న తమ్మినేని వీరభద్రం

లింకు కెనాల్ ఆ కాల్వ కింద పోతున్నటువంటి భూములకు ఎకరాకు రూ.30లక్షల నుండి 40లక్షల వరకు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కేసీఆర్ తో దోస్తానం చేసినప్పటికీ ప్రజల యొక్క సమస్యల పై పోరాటాలు చేస్తామన్నారు. ఈ దోపిడీ వ్యవస్థ మారాలంటే అది సీపీఎం పార్టీ ఎర్రజెండా వల్లనే అవుతుందని అన్నారు. ప్రజలకు ఏదైనా శాశ్వత పరిష్కారం ఉండాలని తాత్కలిక పరిష్కారంతో సమస్య పరిష్కారం కాదని రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలలో విఫలమవుతుందని ఏ సంక్షేమ పథకం కూడా చట్టబద్ధత ఉండడం లేదని సంక్షేమ పథకాలలో కూడా రాజకీయం నడుస్తుందని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు. దున్నే వాడికి భూమి ఉండాలని ఉద్దేశంతో సీపీఎం పార్టీ చేసినటువంటి పోరాటంలో చాలా మంది అమరులయ్యారని ఆయన అన్నారు. పేద ప్రజల సమస్యలపై రాజీలేని పోరాటం నిరంతరంగా చేసే జెండాని ఎర్రజెండా అని అన్నారు. అనంతరం కళాకారులచే వీర తెలంగాణ సాయుధ పోరాటం నాటిక ప్రజలను ఎంతోఆకట్టుకుంది. ఈ కార్యనరకమంలో కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాన్‌వెస్లీ, వనపర్తి జిల్లా సీపీఎం పార్టీ కార్యదర్శి జబ్బార్, మండల కార్యదర్శి బాల్‌రెడ్డి, నాయకులు ఆశన్న, ఈశ్వర్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడికి ఎమ్మెల్యే పరామర్శ..

**జడ్చర్ల, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో గాయపడి హైద్రాబాద్ నిమ్స్‌లో చికత్స పొందుతున్న పెయింటర్ మ్యాకం నరేష్ కుమార్‌ను బుధవారం నాడు స్థానిక ఎమ్మెల్యే డా. సి. లక్ష్మారెడ్డి పరామర్శించారు.



అనంతరం డా. గంగాధర్ నేతృత్వంలో కుమార్‌కు మెరుగైన వైద్యం అందించాలన్నారు.

## ప్రజాగోస- బీజేపీ భరోసా యాత్రలో నేతలు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** రానున్న ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తే విద్యా, వైద్యం ఉచితంగా అందిస్తామని బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ టీడర్ అంజయ్య అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని భగిరథ



కాలనీలో ఏర్పాటుచేసిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. కేంద్రం నిధులతో మిషన్ భగీరథ, జడ్చర్ల నుంచి రాయిచూర్ వరకు నేషనల్‌హైవే, అభివ ృద్ధి చెందిందన్నారు. సీనియర్ నాయకుడు ఎన్‌పీ వెంకటేశ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం ప్రశాతంగా ఉందన్నారు. గతంలో మహబూబ్‌నగర్‌కు పనిచేసిన ఎమ్మె ్మల్యేలు ఎవరు ఇంచ అరాచకం చేయలేదన్నారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మాచారి,నాయకులు పాండురంగారెడ్డి,సురేందర్‌రెడ్డి, పచ్చగట్ల అంజయ్య,నారాయణ యాదవ్,కిరణ్‌కుమార్‌రెడ్డి, కుమార్ సంపత్, సుబ్రహ్మణ్యం , మోహన్ పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

**మూసపేట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** మూసపేట మండల పరిధిలోని నందిపేట గ్రామంలో శ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ గుడి ప్రతిష్ట వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం గ్రామస్తులు ప్రత్యేక పూజలు ఆలయంలో అమ్మవారికి అభిషేకాలు నైవేద్యం సమర్పించి అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దశదినకర్మకు హాజరైన మంత్రి శ్రీనివాస్‌గౌడ్..



**గట్టు, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఆలూరు గ్రామానికి చెందిన శాట్స్ ఛైర్మన్ డా. ఆంజనేయగౌడ్ సోదరుడి కీ.శే నర్సన్‌గౌడ్ దశదినకర్మ బుధవారం ఆలూరులో జరిగింది. కార్యక్రమానికి రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ హాజరై చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం శాట్స్ ఛైర్మన్ డా. ఆంజనేయగౌడ్‌తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మంత్రితో పాటు అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాం, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ సాయిచంద్, వినియోగదారుల ఫోరం ఛైర్మన్ గట్టు తిమ్మప్ప, జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య, ఉమ్మడి జిల్లా మాజీ జడ్పీ ఛైర్మన్ బండారి భాస్కర్, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు హనుమంతునాయుడు, వడ్డేపల్లి జడ్పీటిస కాసపోగు రాజు, బిఆర్ఎస్ నాయకులు వడ్డేపల్లి లక్ష్మిరెడ్డి, వైస్ ఎంపిపి చంద్రన్నగౌడ్, గౌడ సంఘం నేత గంగాధరగౌడ్, మాజీ ఎంపిటిసి వెంకటన్నగౌడ్, నర్సింహారెడ్డి, వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి

**రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ జిల్లా ఎన్నికల అధికారులకు ఆదేశాలు**

**గద్వాల ప్రతినిధి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పక డ్బందీగా చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ జిల్లా ఎన్నికల అధికారులకు ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నద్ధతపై విడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. రేపు ఎలక్టరోల్ తుది జాబితా విడుదల చేయడం జరుగుతుందని



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

ఇంకా ఎపిక్ కార్డులు తీసుకోని వారినుండి సేకరణ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ప్రైవేట్ టీచర్లు, ప్రభుత్వ టీచర్ల మార్కింగ్ ప్రక్రియ పూర్తి చేసి సీఈఓ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాల్సిందిగా సూచించారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ఉండాలని సూచించారు. ఏమైనా ఫిర్యాదులు వస్తే పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. పోలింగ్ కేంద్రాలకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు సిద్దంచేసి పెట్టుకోవాలని తెలిపారు. ఈవిడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ జిల్లాలో 11 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరిగిందని, వాటికి అవసరమైన బ్యాలెట్ బాక్సులు సిద్దం చేసి ఉంచినట్లు తెలిపారు. ఎంసిసిటీంలు ఏర్పాటు చేశామని, ఎన్నికల నిర్వహణకు సంబంధించి నిబంధనలకు అనుగుణంగా పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. విడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, ఆర్డీఓ రాములు, డీఈఓ సిరాజుద్దిన్, సి సెక్షన్ సూపరింటెండెంట్ వరలక్ష్మి, నరేష్, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

# దేశ వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు ఉద్యోగుల సంక్షేమం కోసం భారాసా చేస్తుంది..

**రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి..**

**వనపర్తి ప్రతినిధి,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** దేశంలో ఉన్న ప్రైవేట్ సంస్థలో పని చేస్తున్న ఉద్యోగులకు కార్మికులకు భారత రాష్ట్ర సమితి పార్టీ అండగా ఉంటుందని, తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రైవేట్ రంగంలో పని చేస్తున్న ఉద్యోగుల సంక్షేమ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రైవేటు ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరణలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆశాభావం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు సంఘం జాతీయ అధ్యక్షులు గంధం రాములు, రాష్ట్ర కార్యదర్శి టంకరి శివప్రసాద్ యాదవ్, సోషల్ మీడియా ఇంచార్జీ మోహన్ నాయక్,జిల్లా అధ్యక్షులు చినపాక చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు గద్వాల్ సురేష్, ద్వారపోగు నాగరాజు, ప్రధాన కార్యదర్శి బంకల రవీందర్, హైదర్ అలీ, రవి యాదవ్, నరేష్, కార్యదర్శి గంధం బాలరాజు, సంఘం జిల్లా మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ శైలజ, సుజాత, సాయి, లక్ష్మీ, భాగ్యలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.



ప్రైవేటు ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరిస్తున్న మంత్రి నిరంజన్

**PUBLIC NOTICE**

The General public hereby called upon that my client **BEERLA GALAIAH, S/o Late SATAIAH,** Age: 40 Occ: Agriculture, Muchinthal Village, Shamshabad Mandal, Ranga Reddy District, have entered into an agreement of sale with K.Anjaneyulu S/o Sataiah, R/o Chinna Adirala Village, Jedcharla Mandal, Mahaboob nagar District in respect of Agriculture land bearing Sy.No.84/AA, admeasuring Ac.1-00 gts, situated at Cinna Adirala Village, Jedcharla Mandal, Mahaboobnagar District, and paid advance sale consideration. If any person or persons is/are having any objection, interest or title may contact the undersigned within SEVEN DAYS from the date of this notice along with their objections and valid documents if any, thereafter my client will proceed with sale transaction and further no objections will be entertained.

**Sd/- BEERLA RAGHAVENDRA**
**Advocate**
#20-51, 1st Floor, Unity Complex, Near Bus Stand, Shamshabad Municipality, R.R.District-501218.
**Cell: 9948886002**